REGD. NO. A. 40 | విడి ప్రతి 0-3-0 | శుక్రవారం 16-1-59

# జమీన్ రైతు

సంపుటి 31 ⁑ మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ⁑ సంచిక 3

అధికోత్పత్తికి, సాంఘిక న్యాయానికి, వాగ్దానచెల్లింపుకు, ప్రజాస్వామిక ప్రగతిశీల పరిణామానికి

# భూగరిష్ఠపరిమితి: నాగపూరు విస్పష్టనిర్ణయం

## ఉత్తరప్రదేశ్ రివిన్యూమంత్రితోసహా పెక్కుమంది వ్యతిరేకత

—o—

## అనుకూల ప్రతికూల చర్చలు: అధికార తీర్మానం ఏకగ్రీవామోదం

భూసంస్కరణల తీర్మానంమీద జరిగినంత చర్చ మరే తీర్మానంమీద జరగలేదు. నెహ్రూ, కేంద్రంలోని వారి సహమంత్రులు భూసంస్కరణల తీర్మానాన్ని గట్టిగా బలపరచగా; రాష్ట్రాలలోని మంత్రులు, యితరులు కొందరు తీవ్రంగా వ్యతిరేకించారు. అయితే ఓటింగుకు దకు వచ్చే సరికి, వ్యతిరేకంగా ఒక్కరూ ఓటుచేయలేదు.

ప్రధాని శ్రీ నెహ్రూ యీ తీర్మానం పట్ల ఎంత పట్టుదలజూపారో; నెహ్రూ రాష్ట్రం (ఉత్తరప్రదేశ్) రివిన్యూమంత్రి శ్రీ చరణసింగు దానిని అంతగా వ్యతిరేకించారు.

తీర్మాన ప్రతిపాదకుడు మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం. అక్టోబరు 24, 25, 26 తేదులలో హైదరాబాదులో జరిగిన ఏ. ఐ. సి. సి. సమావేశంలో సుబ్రహ్మణ్యం అధికోత్పత్తికి, గరిష్ఠపరిమితి నిర్ణయం మార్గం గాదని, కమతాలు చిన్నవైతే వుత్పత్తి పడిపోతుందని, కావున సర్వీస్ సహకార సంఘాలను నెలకొల్పి, వుత్పత్తి నధికంచేయవలసిందిగా వెలిబుచ్చారు. భూసంస్కరణలనుగూర్చి ముఖ్యనిర్ణయం జరుగవలసిన హైదరాబాదులో, సుబ్రహ్మణ్యం ప్రోటివారి వ్యతిరేకతవల్ల అప్పుడా సమస్య వాయిదాపడి వుపసంఘం నియమించబడింది. ఆ సుబ్రహ్మణ్యంగారే యిప్పుడు యీ తీర్మాన ప్రతిపాదకులు ఈ సమస్యపై నాగపూరు కాంగ్రెస్‌లో జరిగిన చర్చల సారాంశాన్ని-విమర్శారహితంగా దిగువ యిస్తున్నాము.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యంగారిట్లా అన్నారు.

గరిష్ఠపరిమితి నిర్ణయంలో అస్పష్టవైఖరివల్ల వుత్పత్తి దెబ్బతిన్నది. అందువల్ల తక్షణం పరిమితి విధింపబడాలి. పరిమితి నిర్ణయంవల్ల ...స్తి, గత వాగ్దానాల చెల్లింపు ...హకార వ్యవసాయంవల్ల ...లు ప్రవేశపెట్టేవీలు కలుగు ...రులు దీనిని భరించలేరు. ...రులకు-సమష్టి వ్యవసాయం ...మిపై స్వామ్యముంటుంది. కాని చివరన ఈ హక్కు సమాజపరం కాక తప్పదు.

ప్రభుత్వం అధికోత్పత్తికి చేసిన కృషి అంతా వ్యర్థమైంది. ఇక ఆ బాధ్యతను గ్రామ పంచాయితీలకు, సహకార సంఘాలకు వదలిపెట్టడం సముచితంగా వుంటుంది. ఈ సంస్కరణలవల్ల సాంఘిక న్యాయం చేకూరుతుంది. చేసిన నిర్ణయాలలో తప్పులు కనిపెట్టడం గాకుండా, సత్వరంగా అమలుజరపడంలో శ్రద్ధ తీసుకోవలెను.

### ప్రధాని నెహ్రూ

భూసంస్కరణల విషయంలోగాని, గరిష్ఠపరిమితి నిర్ణయం విషయంలోగాని నేనుకొంచటూ లేదు. భూమికి పరిమితి నిర్ణయించడమంటే, ఆదాయానికి పరిమితి పెట్టడం కాదు. వుపసంఘం సూచించిన సంయుక్త సహకార వ్యవసాయాన్ని, సమష్టి వ్యవసాయంగా పొరపాటు పడగూడదు.

### గోవిందవల్లభపంత్

భూమికి గరిష్ఠపరిమితి నిర్ణయించడం లాభదాయకమా కాదా అనే సందేహముండేది, కాని ఇది అమలు జరపడంలో ఏమాత్రం విలంబనం జరిగినా అది దేశానికి నష్టదాయకమని గ్రహించాను. ఎంతోకాలంగా యీ పరిమితి నిర్ణయం ఆలోచనను కల్గించిన కాంగ్రెసు, ప్రజావిశ్వాసాన్ని పోగొట్టుకోకుండా వుండాలంటే, అమలుజరపక తప్పదు. ఈ నిర్ణయంలో సాంఘిక న్యాయం మిళితమైయున్నది.

గరిష్ఠపరిమితి నిర్ణయం అధికోత్పత్తికి దోహదకారి అనిగూడా పంత్ వెలిబుచ్చారు.

### కళా వెంకట్రావు

భూసమస్య సమగ్రరూపం యింకా గందరగోళంగానే వుంది. ఈ సమస్యను చాల జాగ్రత్తగా పరిశీలించవలసి వుంటుంది. దేవాదాయ ధర్మాదాయ సంస్థలకు పరిమితిని వర్తింపజేయడంలో చిక్కులున్నవి.

—తొరవ 4-వ పేజీలో



సోషలిష్టుసరళి సమాజాశయంనుండి, విప్లవాత్మక సోషలిజంవరకు సారథ్యం వహించి, నాగపూరులో విరమించిన అధ్యక్షుడు శ్రీ ధేబరు

## నాగపూరు తీర్మానసారం

### సబ్ కమిటీ రిపోర్టు

హైదరాబాద్ ఏ. ఐ. సి. సి. నియమించిన కాంగ్రెసు వ్యవసాయ ఉపసంఘం యీ క్రింది సిఫార్సులతో వర్కింగ్ కమిటీకి నివేదిక అందజేసింది.

(1) వ్యవసాయంలో అధికోత్పత్తిని సాగించుటకు, సామాజిక న్యాయం సమకూర్చుటకు భూసంస్కరణలు తక్షణావసరం. అందువల్ల భూమికి సంబంధించి మధ్య దళారీలను తొలగించడం, కౌలుదార్లకు భూమిపై యాజమాన్యపు హక్కు యిస్తూ, 1959 సంవత్సరానికి ప్రస్తుత, భావి భూకమతాలపై పరిమితులు నిర్ణయిస్తూ శాసనాలు గావించాలి; (2) పరిమితులు నిర్ణయించిన తర్వాత మిగిలే భూమిని పక్రమంగా సాగుచేయించుటకు సర్వీస్ లేక సామూహిక వ్యవసాయ సహకార సంఘాల కప్పగించాలి; వాటిలో భూవసతిలేని కార్మికులను, చిన్న రైతులను సభ్యులుగా చేర్చాలి.

ఇది గాక సాగుకు లాయకైన బంజరుభూమి పదికోట్ల ఎకరాలుండవచ్చునీ, దానిని పంపకం చేయుటకు కేంద్రప్రభుత్వం ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని సిఫార్సు చేసింది.

—తొరవ 4-వ పేజీలో

నిర్మల స్పెషల్ * * *

కాపీపొడి - వక్కపొడి

❖ కాపీగింజలు వేయించినవి

పచ్చివి అమ్మబడును

నిర్మల కాఫీవర్క్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు




# కేరళ రాజ్యలక్ష్మి - ఈసారి స్వయం వరంలో ఎవరిని కోరుకుంటుంది?

మళయాళ మనోరమ (కేరళ రాజ్యలక్ష్మి), ఈసారి స్వయంవరంలో ఎవరిని కోరుకుంటుంది? ఈ ప్రశ్నకు ఎవ్వరూ సరియైన సమాధానం చెప్పలేకున్నారు.

ప్రస్తుతం పరిపాలించేవారంటే అసహ్యం కన్పించదు. మా కొద్ది ఎర్రదొరతనం అని గంభీరమైన ఆవేశంతో ఎవ్వరూ అనడం లేదు.

అట్లని యిప్పటి ప్రభుత్వమంటే ఇష్టం చాలమందికి గలదని అనలేము. ఇటువంటి పరిణామం రాకుంటే బాగుండునని విద్యాధికులు, మధ్యతరగతిలోని సదసద్వివేక చతురులు బహిరంగంగానే అంటున్నారు. కాని, ఇంకేమి రావలెనో దీనిస్థానే వారికి అగోచరంగానే వున్నది.

ఇప్పటి ప్రభుత్వంవలన దానిని నడిపించే పార్టీ అనేకవిధాల (వాటినన్నిటినీ వర్ణించవలసిన అవసరంవున్నదా? ఇతర ప్రభుత్వాలున్నచోట జరిగేకథలన్నీ మనం వినడంలేదా?) బలపడిపోతున్నది. అందులో సందేహంలేదు. చేజిక్కినఅవకాశాన్ని జారవిడిచే మూర్ఖులుందురా? ఐతే ఈ బలపడడంలో ఒక్క విశేషమున్నది. ఇతర ప్రభుత్వాలవలన కలిగేబలం కేవ్యల వ్యక్తులకు, అధికార వర్గానికిచెందిన ముఠాలకు చెందుతున్నది. ఇక్కడ, ఆ బలమంతా చక్కగా, మొత్తంపార్టీకి చెందుతున్నది. పార్టీకి మంచి పుష్టికలుగుతున్నది.

ఇప్పటి పరిపాలనవల్ల కొండలు మాత్రం పిండికావాలవు. ఇక్కడ విద్యాధికులందూ, స్వల్పవిద్య గలవారియందూ నిరుద్యోగం విపరీతంగా వున్నది. ప్రథమశ్రేణికి చిన్నపరిశ్రమలు, రెండవశ్రేణికి కుటీరపరిశ్రమలు విరివిగా కావలెను. కనుచూపు మేరలో, ఏ గవర్నమెంటైనా ఈ సమస్యను పరిష్కారం చేయగలరని తోచదు.

ఈ నిరుద్యోగులంతా 'సర్వపక్ష' సభ్యులై పోతున్నారు. ఎవరు ఊరేగింపుతీసినా, రూపాయిపావలాకు గోలచేసే మనిషి దొరుకుతాడనీ, ప్రచ్ఛన్నంగా గెమరా ప్రయోగం చేస్తే, నినాదాలిచ్చే వారంతా అన్ని ఊరేగింపులలోనూ ఒక్కరేనని తెలుస్తుందనీ ఒక విపయజ్ఞుడు 'సంచారి' తో అన్నాడు.

త్వరలో (ఆరు నెలలలో) విస్తృతమైన అధికారము లివ్వబడిన పంచాయతీల ఎన్నికలు జరుగనున్నవి. ఇందులో బలాబలాలు తేల్చుకునే ప్రయత్నిస్తే, ఇక్కడ ప్రజాహితజీవనానికి చాల నష్టం, హాని కాగలదు. అందువల్ల సర్వోదయ నాయకుడైన శ్రీ కేలప్పగారి అగ్రనాయకత గాంధీ మార్గావలంబులైన కార్యకర్తలందరూ, రాబోవు పంచాయతీ ఎన్నికలలో పార్టీరహితమైన రీతిగా, అనగా పార్టీలకతీతంగా, కర్తవ్యంగా నడువవలెనని తెలియజేసినారు. ప్రజాభిప్రాయాన్ని వారు ఈ పద్ధతి కనుకూలంగా త్రిప్పవలెనని ప్రయత్నిస్తున్నారు. కేరళ ప్రజల యోగక్షేమాలను గమనించినవారు, దూరదృష్టిగలవారు, వివేకులు కెలప్పగారు సూచించిన మార్గాన్ని బలపరచడం న్యాయం.

దీనివలన ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుంది. అట్టి వాయుమండలంలో దూర్తులకు, ఆ పాపకు శక్తులకు తావుండదు. రాజకీయంగా లోక సమ్మతమైన మార్గాన ఆ సేవకశక్తులు కృషిజేయగా, ఎవరుకృతకృత్యులైనా వాంఛనీయమే.

ప్రస్తుతంయాత్రం ఒకబాధ అందరికీ కలిగింది. పేదలు మరీ నలిగిపోతున్నారు. తిండిగింజలధర అధికమైపోయింది. రోజూ ఎక్కడనో ఒకచోట, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీవారో, పి. యస్. పి. వారో ఏదో ఒక ఆహారధాన్యాల సంబంధమైన నిరాహారదీక్ష చేస్తూనేవుంటారు. ఉత్సవాలు, ఊరేగింపులు, 'ఇంకిలాబ్ జిందాబాద్' కేకలు దిక్కులు నిండుతున్నవి. పైనుంచి పన్లయిలు సరిగా వస్తే ఆహారసమస్య పరిష్కారం అవుతుందని ప్రభుత్వపక్షం వారంటారు.

భూసంస్కరణాలు కొంపదీస్తున్నవి. ఏ ప్రభుత్వం వీటిని తెస్తుందో వాటికి నాణా చికాకులుతప్పేటట్లు లేదు. ఇక్కడభూమిగలవారు అత్యధిక సంఖ్యాకులు మధ్యతరగతి యులు. వీరికీ, వీరి కౌలుదార్లకు తగాదావస్తే, ఎటు చెప్పబోయినా చిక్కే. అందువల్ల, మధ్యమవర్గీయులపట్ల కొంతసుముఖవృత్తితో వుండేమార్గం చూదామని ప్రభుత్వపక్షానికి మనసులోవుద్దు. కాని గ్రామాలలోని కౌలుదార్లంతా ప్రభుత్వంతమదని గంతులేస్తుంటే, వారి భూస్వాములతో ప్రభుత్వం రాజీమార్గాన్ని ఎట్లా అన్వేషించదం? ఈసమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వుంటే, ఈకల కేపన గాయడానికి వుండేదే గాని అది యిప్పుడు ఇంకో పార్టీవారికి లభ్యమైనది.

కాని, ఈ సమస్య, ప్రభుత్వాన్నెదిరించి ఆందోళన చేయడానికి ఉపయోగపడదు. కాకుంటే, పరిపాలనకు వచ్చినపుడు ఎట్లా రాజీపడవలసి వస్తుందో చూదారా, మరి యితర రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాల మీద నిత్యం వినబడే విమర్శనల గురించి లోకులు ఆలోచిస్తారా అని కాంగ్రెస్ పార్టీ వారనవచ్చు. ఇంతవరకు పరిస్థితి వారికి అనుకూలమైనది.

ప్రభుత్వంలోవున్న పార్టీ నెదిరించే పెద్ద పార్టీయైన కాంగ్రెస్ పార్టీకి చక్కటి సంఘటన లేదు. అది చాల అవసరం. తమిళనాడులో రాజాజీని ప్రధాని జేసిన పరిస్థితి కంటె విషమించిన పరిస్థితి కేరళలో ఉదయించింది. కాని, ఇక్కడి పరిస్థితిని ఆ విధంగా గమనించి, చికిత్స చేసేవారున్నారా?

రాజాజీ నిష్క్రమించినా, నాడార్ నెట్టుకొని వస్తున్నారు. నాడారును కేరళ చిక్కులు అడ్డినవి. ఈ సందులో రాజాజీచే అణచబడిన శక్తులకు తిరిగి తలయెత్తి నడవడానికి అవకాశం కలిగిందని కొందరు వివయ

—రెండవ 8వ పేజీలో

జపాను పద్ధతి అయిపోయింది!

## ఇక చైనాపద్ధతి

జపాను పద్ధతిలో వరిసాగు ప్రచారం కృషి విరివిగా జరిగింది. అధికోత్పత్తి అది పుత్రిను పద్ధతని రైతులలో విశ్వాసాన్ని కల్గించలేక పోయారు మన వ్యవసాయ నిపుణులు!

ఇక చైనావుత్పత్తి సంఖ్యలకు భ్రమసి పోయిన మన ప్రభుత్వం, పరిశీలనకు ఒక సంఘాన్ని పంపుతున్నది. వారు తిరిగి వచ్చిన తర్వాత 'జపాను వరిసాగు' బోర్డులను త్రిప్పి, 'చైనా వరిసాగు' అని వ్రాయవలసి వుంటుందేమో!

విదేశాంగ విధానంలోని భారతదేశ ప్రత్యేకమార్గం, వ్యవసాయ రంగంలో గూడా రూపొందించలేరా?

# హైదరాబాద్ లేఖ

* * * మా విలేకరి * * *

## ధాన్య సేకరణ- కేంద్రం ధరను తిమ్మా రెడ్డిగారు మార్చుచేయలేక పోయారు


ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ లో ధాన్య సేకరణ (నాలుగు లక్షల టన్నులు) రాష్ట్ర ప్రభుత్వమే చేస్తుందనీ, సేకరించబడిన ధాన్యం, రాష్ట్రంలోని కొరత భాగాలలో అమ్మకంకోసం విడుదలచేసే అధికారంకూడా రాష్ట్రప్రభుత్వానికి వుంటుందని వ్యవసాయ మంత్రి తిమ్మారెడ్డిగారు, ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన తరువాత చేసిన ప్రకటన, ఇక్కడ అధికార అనధికార వర్గాలలో సంతోషాన్ని కలిగించింది.

1951 నాటి ఎన్నికల ఫలితాన్ని చవి చూసిన రాష్ట్రకాంగ్రెసు నాయకులు ధాన్య సేకరణకు ఇంతవరకు విముఖంగా వుంటూ వచ్చారు. కాని కేంద్రం ఒకధర నిర్ణయించి సేకరణారంభించేసరికి, రాష్ట్రప్రభుత్వం తన అభిప్రాయాన్ని మార్చుకోవక తప్పలేదు.

కేంద్రం, ధాన్యసేకరణ చేయుటంవల్ల రాష్ట్రంలో ముఖ్యంగా కట్టణప్రాంతాలలో ఆహారపరిస్థితి విషమించింది. పైగా కొరగు రాష్ట్రాలని పేరుపొందిన రాష్ట్రాలలో కేంద్ర ధాన్యసహాయంతో ధరలు తక్కువగా వుండడం, మిగులు ప్రాంతమైన మన రాష్ట్రంలో ధరలు హెచ్చుగావుండడం లాంటి విపరీత స్థితికూడా కలిగింది.

రాష్ట్రప్రభుత్వమే సేకరణకు పూనుకుంటే ఎక్కడెక్కడ ధాన్యం నిలువలు ఎక్కువగా వున్నాయో, ఎప్పుడు సేకరణ ఎంతవరకు చేస్తే రైతులకుగాని వినియోగదార్లకుగాని ఇబ్బంది, నష్టంకలుగకుండా వుంటుందో గమ

—రెండవ 6 వ పేజీలో



జమీన్‌రైతు

శ్రీ విలంబి, పుష్య శుద్ధ సప్తమి
26 పుష్యా., 1880. (16-1-1959)

# నాగపూరు నిర్ణయాలు

నాగపూరు నిర్ణయాలు విప్లవాత్మకమైన వని ప్రధాని నెహ్రూ మొదలు అందరూ వ్యాఖ్యానించారు.

సహాయ నిరాకరణమువంటి తీవ్రతర కార్యక్రమాన్ని చేసింది 1920 నాగపూర్ కాంగ్రెస్. ప్రజల జీవన్రమాణాభివృద్ధికి, సాంఘిక న్యాయానికి విప్లవాత్మక నిర్ణయాలు చేసింది మొన్నటి నాగపూరు కాంగ్రెస్. అవడిలో కాంగ్రెస్ తన ఆశయాన్ని మార్చుకొని, దేశానికి విస్పష్ట సందేశాన్నిస్తే; నాగపూర్ కాంగ్రెస్ ఆ ఆశయాన్ని కూడా మరింత స్పష్టపరచి సోషలిజంపట్ల కాంగ్రెస్ చిత్తశుద్ధిని శంకిస్తున్న వారికి సందేశం నివృత్తి చేసింది.

[illegible]

...పోతున్న కాలంతో పడంకలు పుటకే, అభ్యుదయ ప్రపంచంలో వెనుకబడకుండుటకే ప్రధాని వీటిని అమలు జరుప తొందరపడు తున్నారని మా భావం. వారు ఆ విధంగా తొందరపడడం ధర్మంగూడా. కాని అవి అమలు జరుపుటకు చిత్తశుద్ధితో పనిచేసే అనుచరబృందము, అనుకూలమైన పరిస్థితులు అవసరం. వాటిని చూచుకోకుండా తొందర పడినందువల్ల ఆశించిన ప్రయోజనం సిద్ధించదు; అది అనవసర ఆలజడికి, అసంతృప్తికి హేతువవుతుంది.

---

# నాగపూరు తీర్మాన పాఠం

(మొదటి పేజీ తరువాయి)

## వర్కింగుకమిటీ తీర్మానం

[illegible]

...చింపబడాలి; (2) ఏ వ్యక్తిగాని మూడేళ్ల కాలం తన భూమిని బీడుగా పెట్టితే ఆ భూమిపై యాజమాన్యపు హక్కును కోల్పోతాడు. ఏ పరిహారం లేకుండా అది గ్రామ పంచాయతీకి చెందుతుంది. (3) సామూదాయిక భూములన్నీ పంచాయతీలకు చెంది, సహకారసంఘాల యాజమాన్యంలో వుంటాయి. వాటిని ఎవ్వరికీ కౌలుకివ్వుటకు వీల్లేదు; (4) భూమిని దున్ని పండించేవాడు; పంటలో భాగస్వామియై కౌలుదారుగా పరిగణింపబడాలి.

నాగపూరు కాంగ్రెసు మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానమును యీ దిగువ యిస్తున్నాము:

### గ్రామీణవ్యవస్థ

(1) "గ్రామ పంచాయితీలు, గ్రామసహకార సంఘాల ప్రాతిపదికపై, గ్రామీణ వ్యవస్థ నిర్మాణం జరగాలె. వాటికి ప్రత్యేకించబడిన విధులను నిర్వర్తించుటకు అవి తగిన అధికారాలు, వనరులను కలిగివుండాల. గ్రామీణ సహకార సంఘాలన్నీ కలసి, యూనియన్‌గా ఏర్పడవచ్చును. భూమిని కలిగివుండినా లేకపోయినా, గ్రామంలో శాశ్వతంగా నివసించే వారందరూ ఆ సహకార సంఘంలో సభ్యులుగా చేరుటకు...

[illegible]

### భావి వ్యవసాయ విధానం

[illegible]

### సర్వీస్ సహకారసంఘాలు

[illegible]

### భూకమతాలపై పరిమితులు

[illegible]

# కాంగ్రెస్ అధ్యక్షురాలుగా శ్రీమతి ఇందిరాగాంధి

క్రొత్త కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ప్రధాని నెహ్రూ కుమార్తె శ్రీ మతి ఇందిరాగాంధిగారు నిర్ణయమైనారు. ప్రధాని సోషలిస్టు ఆశయ సాధనలో యీమెవల్ల కాంగ్రెస్‌పక్షంగా పూర్తి సహకారముండవచ్చుగాని, నంస్థనిర్మాణ వ్యవహారాలు చక్కదిద్దదక్షత యీమెలోవున్నదా అనేది సందేహం. కాంగ్రెస్‌లోని అతివాద వర్గానికి చెందిన ఈమె అధ్యక్షత సంస్థలో ఎలాంటి మార్పులు తెస్తుందో చూద్దాం.

వలెను. పరిశ్రీత్ర వ్యవసాయ పద్ధతులవనుసరించడం ద్వారా గాని, ఆదనపు ఉపాధులవల్ల నైతేనేమి గ్రామీణ ఆదాయాలు పెరిగితే అట్టి వాటిపై పరిమితి ఏర్పరచబడగలదని...

[illegible]

### పంటలకు కనీసధరలు

(4) [illegible]

### ప్రభుత్వ టోకువ్యాపారం

(5) [illegible]

### బంజరుభూములసాగు

(6) [illegible] ...మించవలెను." అని కాంగ్రెసు ప్రభుత్వమును కోరుతూ.

పైన సూచించబడిన చర్యలను త్వరగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోగల వని, కాంగ్రెసుసంఘాలు యితరుల సహకారంతో దేశంలోని కోట్లాదిమంది రైతులలో ఉత్సాహాన్ని చోరవను, స్వయం సహాయమును రేకెత్తించుటకు సహకరించగల దని యీ కాంగ్రెసు మహాసభ ఆశిస్తున్నది.

---

# పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

### జనవరి తిథులు

| | | | | |
|---|---|---|---|---|
| 17 శని | అష్టమి | ప | 3-39 | గం. వ. |
| 18 ఆది | నవమి | సా | 5-36 | గం. వ. |
| 19 సోమ | దశమి | రా | 7-33 | గం. వ. |
| 20 మంగళ | ఏకాదశి | రా | 9-20 | గం. వ. |
| 21 బుధ | ద్వాదశి | రా | 10-53 | గం. వ. |
| 22 గురు | త్రయోదశి | రా | 12- 6 | గం. వ. |
| 23 శుక్ర | చతుర్దశి | రా | 13-53 | గం. వ. |

## విత్తనములు ధాన్యం

దివ్యమైన కేసన్లు, గొరెలు, పొట్టిజల్ల వడ్లు మొదలగు విత్తనపు ధాన్యము అమ్మ యుటకు సిద్ధముగా యున్నవి.

వివరములకు : హోటలు అంజిరా పొగతోటపల్లె - నెల్లూరు.

## ఇదీ లోకవృత్తం

(3వ పేజీ తరువాయి)

గ్రాం భావిస్తున్నారా.

కేరళ ప్రభుత్వాన్ని నడిపించే శక్తానికి ఇట్లా భారత పత్రికా మాట్లాడితే అంతర్జాతీయ సమస్య! కాని కేరళ, కాంగ్రెస్ పార్టీకి ఆట్లా వున్నదా? వుంటే ఏదీ సరియైన పథకం గోచరించదే!

ఇంత చదువుగల సీమలో, అనేక దినపత్రికలను దేశ భాషలలో పోషించే సీమలో, ఎత్తరా చెయ్యెత్తు అంటే చెయ్యెత్తే జనంలేని సీమలో దేశంయొక్క భారాన్ని ఎత్తివేసేదు కాని లోకమాన్యుడైన నాయకుని మార్గదర్శకంలో నడిచే పెద్దపార్టీ నెగ్గలేకపోవడానికి కారణం? ఇది కాంగ్రెస్ పెద్దలు అతిశ్రద్ధగా గమనించదగిన విషయం.

కేరళలో ప్రజలను చక్కని మార్గాన నడుపగల కొన్ని నిర్మాణాత్మక శక్తులున్నవి. వాటిలో క్రయిస్తవాశ్రమం ఒకటి. యిది మాంగాణంలో (కొట్టాయం సమీపంలో) వున్నది. వీరు విచిత్రమైన క్రయిస్తవులు. ఎంతటి విచిత్ర పీఠ్యాలో అంతటి పరిశుద్ధాత్ములు. వీరు నడిపే పత్రిక అరుణోదయం వీరి ఆశయాలను పరికించండి. ఏసుక్రీస్తు సరేసరి, గాంధి, వినోబా, డాక్టర్ ఖాన్ సాహెబ్, పోప్... మైత్రి వీరి ముఖ్యాశయం. ఈ మాస పత్రికలోని విషయాలు; సర్వోదయం, ఈషని షత్తుల తాత్పర్యాలు, ఏసుక్రీస్తు బోధలు... సాధుమత్తయి ఈ ఆశ్రమంలో గురుకులం నడుపుతున్నారు. అనేక వృత్తులలోని వారు ఇక్కడకు వచ్చి మైత్రిబోధ పొందుతారు. గురుకులంలో విద్య వారికి మంచిమనుష్యులనుగా తయారుచేస్తుంది. ఇతర చదువులు చదివి, యువకులు ఇక్కడ ఆధ్యాత్మిక గాంధీ ర్యాన్ని పొంది పోతుంటారు.

ఈ క్రయిస్తవులు ఏ ఒక్క చర్చికి చెందిన వారు కారు. ధార్మికులైన హిందువులవంటి సమానభావంగల క్రయిస్తవులు వీరు. వీరి పత్రిక సగం మళయాళంలో సగం ఇంగ్లీషులో వుంటుంది.

ఇటువంటి ఆశ్రమాలను దేశమంతా నెలకొల్పడం మంచిదేమో!

ఈ కేరళలో అందమే అందం, అంతా లావణ్యం, సౌమ్యం, అపురూప సుందరుల నిలయం వున్నదని కేరళ వెలుపలి జనం వాడుకగా చెప్పుకుంటూ వుంటారు. ఇదంతా అతిశయోక్త్యలంకారాలతో కూడిన భావన.

ఈ దేశంలోగల మహా అంద వికారమైన జనాన్ని లెక్కవేస్తే వారి సంఖ్య కేరళలో అధికంగా వుంటుంది; లెక్కబెట్టి చూడండి. ఇక వేషభాషలలో, నూత్నంగా ఆంధ్ర మహిళలవలె చీర గట్టేవారు తప్ప (వీరు అత్యల్ప సంఖ్యాకులు) మిగిలిన వారంతా 'చేట్టి' (నడుముచుట్టూ నాలుగుమూర బట్ట చుట్టినట్లు) తోనే కాలక్షేపం చేస్తారు. 'ఏమిటో' తెలియదు; పైపంచలను పమిటెలుగా ప్రత్యేకంగా వాడుతారు. అంద చందాలన్నీ ఆ పైపంచలలో కొంచెం కొంచెంగా చూపిస్తున్నారు. మహిళలు మహా చురుకుగా వుంటూ శ్రమజీవులైనవారై వున్నారు. నవనాగరికులైన కేరళ మహిళలు అద్భుతమైన లావణ్యాన్ని ప్రదర్శిస్తారు; పాతకాలంనాటి వారు అతి వికారంగా వుండేవారకేకులు ఉన్నారు.

[గా మా ప ల లో] పేటికి ఒక 'ముండు' (మోకాళ్ళ వరకు వచ్చే నడుము బట్ట)తో కాలం గడిపే స్త్రీ పురుషులనేక మంది కేటికే వున్నారు.

... కరీంనగర్ జిల్లాలో,

ఆయాల గోదావరీ తీరానగల మంథనలోని మగరాయుళ్ళయిన మహిళమహారాలి కేరళ మహిళలు ఎక్కువమంది వుంటారు. కండ పుష్టిమెండు. శ్రమకోర్చేపాటవంకద్దు. కాని లావణ్యం, సౌంపు, నాజూకు కన్పించవు. ఇవన్నీ అత్యద్భుతంగా నవనాగరికులైన యువతులందు కేంద్రీకృతమైయున్నవి.

దేశమంతా తిరిగిచూచినతర్వాత ఆడ-మగ భేదాలు సహజమైన లక్షణాలు ఆంధ్రసీమలోనే కొంతవరకు పొందికగా వున్నాయేమో ననిపిస్తుంది. కాని తెలుగువారికిగల తెగులు: 'పొరుగింటి పుల్లకూరరుచి.'

---

## సోవియట్ రాకెట్

ఈనెల 2 తేది ప్రయోగింపబడ్డ సోవియట్ రాకెట్ 34 గంటల్లో చంద్రమండలం దాటి 8 తేదిన సూర్యమండలంలో పరిధి చేర్పరచుకొని సూర్యగ్రహానికి 9 కోట్ల 10 లక్షల మైళ్లదూరంలో పరిభ్రమిస్తున్నది.

---

## శివారెడ్డి పద్యాలు

అవసరమ్ము కాల్వ లాపన్ని జేరంగా
మన్నరావుదాను నాపినట్టి
నాకచక్యమునకు సంప్రీతి ప్రకటిస్త,
బ్రహ్మరథమునకత, బహుమతిస్త.
నిరపరాధియైనవద్ధా మరణించిపాదంట
అతివిషాదకరము అగలాట్లా!!
గోసెడాయువుంటె గుండేమి చేస్తుంది?
మిత్త తేమి జేయు? బ త్తెముంటె.
ఎఱ్ఱసోదరులకు యెు కాలిపంచాయె
నవ్వులాయె క్రొత్త నాయకులకు
విన్న చేదు కాస్త నెల్లూరు కాల్వల్లా
తీవమక్రైంది, తైపురిగిపాయింది.


### కేరళబియ్యం

కేరటవ్వల్లజాను కేరళ్లో బియ్యమ్ము;
పపర మేసితినదు పాడుకైను,
రాఘవయ్యకొన్ని రావ్యంగ చెర్చారు
వాంతికొచ్చినది వాటివంకలాస్తి.

### లేగుంటపాడు సభ

ఏమిటండిగల్ప? ఏవూర్లో? వావూర్లో
లేగ్నపాట్లో, లేను లేనులేండి
కమ్యూనిస్టుపార్టి కక్కుర్తి తేసారు,
మూత్తి కొడవలోళ్ళ మొత్తుకోళ్లు.
పేరు కాశివన్న, కేంద్రన్న, శేషన్న,
ప్రభృతులొచ్చి, లేగ్నపాటకొచ్చి,
మాస్కోబూరకూరి పటుమాటలైనారు
అర్ధరాత్రి వింధులారగించి.
గోడుగుబట్టినారు కొణ్ణాల్లర సాక్షి,
కోలివినారు వైనాక కొండినార్లు
కేర్ల పాదములకు కేలోడ్చినారప్పు
ఎఱ్ఱసోదరులకు సిగ్గు! సిగ్గు!
కమ్యూనిస్టుపార్టి కలకాలమయ్యింది
సిద్ధిపొంది, మనకు బుద్ధిలేదు
చాటుమాటుపైగ చందాలు కెల్లిస్తాం;
కట్నమిస్తాం, ఖర్మ; కలవరిస్తాం.


## అకాలంలో కూడా పండే పంటలు




మాజీ సైనికుడు నారాయణ ప్రస్తుతం తన పొలం దగ్గరే మకాం వేసుకొని సుఖంగా కాలక్షేపం చేస్తున్నాడు. నాలుగు మూలలా తిరిగివచ్చిన పాటవంవల్ల అతనికి లోకజ్ఞానం బాగా వుంది. డబ్బు ఆలా మూట కట్టి పెట్టినందువల్ల ఏమీ ప్రయోజనం లేదని అతనికి తెలుసును. అలాగని నగలూ, వస్తువులూ కొని దాచుకోవడమూ అతనికి ఇష్టం లేదు—దొంగల భయం మూలాన। క్రితంసారి తన పంట అమ్మటానికి పట్నం వెళ్ళినప్పుడు నారాయణ జాతీయ ప్రణాళిక పొదుపు సర్టిఫికేటు ఒకటి కొన్నాడు. ఈ పెట్టుబడి చాలా ఉత్తమమైనదనీ, ఇందువల్ల పన్ను లేకుండా వడ్డీ కిడుతుందనీ అతను ఎరుగును. పొలెంలో నారాయణ పొరుగున వున్నవారు కూడా ఇలాగే సర్టిఫికేట్లు కొన్నారు. వాళ్లకి కూడా అగ్నిప్రమాదాలు, దొంగలు మొదలైన ప్రమాదాలవల్ల ఇంక భయం లేకుండా పోయింది.

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం తాలూకు జాతీయ ప్రణాళిక పొదుపు సర్టిఫికేట్లు మొదలైన ప్రభుత్వ హామీ పత్రాలలో పెట్టుబడి పెట్టిన మీ డబ్బు మీకు లాభం చేకూర్చడమే గాక, జాతియాభివృద్ధి కార్యక్రమాలు అమలుపరచడానికి అవసరమయ్యే ధనసహాయం చేయడం కూడా జరుగుతుంది.

**12-ఏళ్ల జాతీయ ప్రణాళిక పొదుపు సర్టిఫికేట్లు**

- పన్ను లేకుండా సాలీనా 5·41% వడ్డీ.
- రూ. 5 మొదలు రూ. 5,000 వరకు వివిధ విలువల్లో అన్ని పోస్టాఫీసుల్లోనూ సులువుగా లభిస్తాయి.
- భారత ప్రభుత్వంచే హామీ ఇవ్వబడినవి.

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం తాలూకు ప్రభుత్వంవారి ఇతర హామీ పత్రాలు:

10 ఏళ్ల ట్రెజరీ సేవింగ్సు డిపాజిట్ సర్టిఫికేట్లు
పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు డిపాజిట్లు.

### జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ

ఈ పెట్టుబడులను సంబంధించిన ఇతర వివరాలకు ఏజంటులకు నాగపూరులోని నేషనల్ సేవింగ్సు కమీషనరుకు గాని, మీ రాష్ట్రంలోని రీజనల్ నేషనల్ సేవింగ్సు ఆఫీసరుకు గాని వ్రాయండి.


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore.